

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


చిత్తూరు తిరుపతి

ఆదివారం 15 జూన్ 2025




# తీపెరుగని మామిడి రైతన్నలు

- గిట్టుబాటు ధర లేక తల్లడిల్లి పోతున్న రైతన్నలు
- ప్రతి ఏడాదీ గిట్టుబాటుకు ఎదురుచూపులు
- మామిడిపై ఆసక్తిని కోల్పోతున్న రైతులు
- చెట్లలోనే కాయలను వదిలేస్తున్న రైతన్నలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**

ప్రభుత్వాలు మారిన మామిడి రైతుల బతుకులు మారడం లేదు. ప్రతి ఏడాది గిట్టుబాటును చవి చూడకపోవడంతో జిల్లాలోని మామిడి రైతులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. వ్యవస్థ మొత్తం దళారీల చేతుల్లోకి వెళ్లిపోవడంతో మామిడి రైతులకు మొండి చేయి మిగిలిందని పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిత్తూరు జిల్లా మామిడి పంటకు ప్రసిద్ధిగాంచింది. జిల్లాలో విస్తారంగా రైతులు మామిడి తోటల పెంపకాలను చేపట్టారు. ఉన్న భూమిలో వ్యవసాయాన్ని కొనసాగించ లేకుండా మామిడి చెట్లు పెంచి వాటి ఫల సాయంతో కుటుంబాలను పోషించుకోవచ్చు న్న ఆశతో రైతులు మామిడి పంటలపై దృష్టిని సారించారు. దీనికి తోడు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద మామిడి చెట్లు పెంపకాలకు వెసులుబాటు కల్పించింది. దీంతో రైతులు జిల్లాలో విస్తారంగా మామిడి తోటలు పెంపకాన్ని చేపట్టారు. గత ఆరు సంవత్సరాల నుండి మామిడికి సరైన గిట్టుబాటు ధరను ప్రభుత్వాలు కల్పించకపోవడంతో మామిడి సాగు రైతులు నష్టాలను చవిచూశారు. మామిడి పంట అధిక దిగుబడి రావడానికి మామిడి చెట్లపై అధిక పెట్టుబడులు పెట్టి ఆశగా ఎదురు చూశారు. ప్రతి ఏడాది పెట్టుబడులు పెట్టడమే కానీ గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులు సైతం చేతికి అందడం లేదని జిల్లాలోని రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది మామిడి కి గిట్టుబాటు ధర కల్పించాలని రైతన్నలు రోడ్డెక్కిన సంఘటనలే అధికంగా ఉన్నాయి. తమ పంట పొలాల్లోని మామిడి కాయలను అష్ట కష్టాలు పడి కోసి ట్రాక్టర్లో తరలించినప్పటికీ దళారీలు మామిడి రైతులను దగా చేస్తున్నారు. గిట్టుబాటు ధర

మిగతా 2లో



# రథోత్సవంపై ప్రసన్న వేంకటేశ్వరుడి అభయం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు ప్రసన్న వేంకటేశ్వరస్వామి రథోత్సవంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 7- 8.30 గంటల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహ పూజ చేపట్టారు. తదుపరి 8.41 - 8.55 గంటలమధ్య రథారోహణం, 8.55-8.58 గం.ల మధ్య రథాగమనం నిర్వహించారు. 9-10.30 గంటలకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు. సా. 5.30-6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. రాత్రి 7-8 గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.

**నేడు చక్రస్నానం, ధ్వజావరోహణం**

జూన్ 15 ఆదివారం ఉదయం 8-9గంటల మధ్య పల్లకీ ఉత్సవం

మిగతా 8లో

# మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

- నాణ్యమైన మామిడికాయలను వివిధ ప్రవేట్ కంపెనీలకు రైతులు సరఫరా చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు రూ.168కోట్లు సబ్సిడీ రూపంలో అందజేస్తుంది
- రాష్ట్ర వ్యవసాయ, సహకార అనుబంధ రంగాల శాఖ మంత్రి కే.అచ్చెన్నాయుడు

**గుడిపాల/పాకాల, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి సబ్సిడీ రూపంలో రూ.168కోట్లు చెల్లిస్తుందని వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాఖ మంత్రి



అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లాలో ఒక్కరోజు అనగా శనివారం పర్యటనలో భాగంగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలంలో గొల్లమడుగు నందు మామిడికాయల నిల్వ ఉంచిన పండ్ల యూనిట్ను పరిశీలించుచున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపీ ప్రసాద్ రావు, హర్ట్ కల్చర్ సెక్రెటరీ రాజశేఖర్ బాబు, అర్టికల్చర్ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కంపెనీలో మామిడికాయ ప్రాసెస్ యూనిట్లను పరిశీలించారు. మామిడికాయ జ్యూస్ ఎలా తయారవుతాదో పరిశీలించారు. అనంతరం పల్లూరు నందు మామిడి రైతులతో ముచ్చటించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులను అన్ని విధాల ఆదుకోవడానికి తెలుగు దేశ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆలోచనతో మామిడి రైతులను ఆదుకోవడానికి ఈరోజు కంపెనీలతో చర్చించి ఒక ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వివిధ కంపెనీలు 8 రూపాయలకే కేజీ మామిడి పండ్లు ధర నిర్ణయించడం జరిగిందని,4 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం

మిగతా 8లో



# కూటమి ప్రభుత్వంప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

4లో

పురపాలక శాఖా మంత్రి నారాయణ

# యోగాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇందిరా మైదానం ఇండోర్ మల్టీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహాచారి, పాల్గొని యోగా చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనము గడిచిన మే 21 నుంచి జూన్ 21 తారీకు వరకు యోగాంధ్ర

మిగతా 5లో



## మంత్రికి ఎమ్మెల్యే స్వాగతం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం శనివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుకి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పుష్పగుచ్ఛాలు అందించి సాదర స్వాగతం పలికారు.

## కారు ద్విచక్రవాహనం ఢీ - మహిళ మృతి

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల కారు ద్విచక్ర వాహనం ఢీకొని ఒక మహిళ మృతి చెందిన సంఘటన బెంగుళూరు- తిరుపతి జాతీయ రహదారిలోని రొంపిచెర్ల మండలం, బోనంవారి పల్లి వద్ద శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి నరసింగ పేటకు చెందిన ఎన్.వి సవిత (56), చందర్ (38) ద్విచక్ర వాహనంలో తిరుపతిలో శనివారం రాత్రి జరగనున్న శుభకార్యంలో పాటలు కచేరి కార్యక్రమానికి వెళ్తున్నారు. అయితే తిరుపతి వైపు నుంచి పీలేరు వైపుకు వెళుతున్న బోనంవారి పల్లె వద్ద ఢీకొన్నాయి.. ఈ ప్రమాదంలో సవిత (56) అక్కడికక్కడే మృతి చెందారు. చందర్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో వారు చికిత్స నిమిత్తం అన్నమయ్య జిల్లా, పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రొంపిచెర్ల ఎస్ఐ సుబ్బారెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## మురికి నీటి గుంతలో పడి చిన్నారి మృతి

**రొంపిచెర్ల,మేజర్‌న్యూస్:** మురికి నీటి గుంతలో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన రొంపిచెర్ల మండలంలోని రొంపిచెర్ల గ్రామపంచాయతీ లక్ష్మీ నారాయణ కాలనీలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్.ఆసిఫ్, ఉస్మాల కుమార్తె ఆజా మిర్జా (3) వీధిలోని మురికినీటి గుంతలో పడ్డారు. అక్కడ పిల్లలు చూస్తూ ఉండగానే నీటి గుంతలో పడి మునిగిపోయింది. వీధిలోని వారు కేకలు వేయడంతో గ్రామస్తులందరూ పరుగులు తీసి కాపాడే ప్రయత్నం చేశారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మన్నీరుగా విలపించారు. వీధులలో 5, 6 అడుగులు లోతు గుంతలు కొట్టి, వదిలేయడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. అధికారులు తగుచర్యలు తీసుకుని ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మురికినీటిగుంతలపై బండలు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ సుబ్బారెడ్డి సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## ఖాళీ తొర్రపై సిమెంట్ రోడ్డు.. పొంచి ఉన్న ప్రమాదం

### వాహనాల రాకపోకలతో కంపిస్తున్న రోడ్డు పట్టించుకోని అధికారులు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా సిమెంట్ రోడ్డు ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితిలో ఉంది. పైకి చూస్తే బాగా నిర్మించబడిన రోడ్డులా కనిపించినా లోపల మాత్రం అది ఖాళీ తొర్ర పై నిర్మించబడినట్లు తెలుస్తోంది.పైప్ లైన్ కొరకు తవ్విన కాలువ కారణంగా మట్టి కరిగి ఖాళీ తొర్ర గా మారిన వైనం.వాహనాలు, ముఖ్యంగా భారీ వాహనాలు వెళ్లినప్పుడు రోడ్డంతా కంపిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి.రోడ్డు ఎప్పుడెప్పుడు కూలిపోతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ ప్రాంతాన్ని రోజూ వందలాది మంది ప్రజలు ఉపయోగిస్తుండటంతో ప్రమాదం ఎప్పుడైనా జరగొచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఘటన జరగకముందే సంబంధిత శాఖల అధికారులు స్పందించి, తక్షణమే పరిశీలించి మద్దతు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ప్రజల ప్రాణ భయంతో ఆందోళన చెందుతున్నారు.అధికారుల తక్షణ మే స్పందించి చర్యలు చేపట్టాల్సిందిగా కోరుచున్నారు.



## నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలంలోని శుక్రవారం కర్ణాటక హొస్కోట రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పుల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థి తులసి మృదేహానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు ఓదార్చి అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి, ఎంపీపీ సరిత జనార్ధన్, మండల అధ్యక్షులు మణి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్, జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, సర్పంచ్ బాబు, నాయకులు హరి రెడ్డి, వెంకటేష్, యోగానందం, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తీపెరుగని మామిడి రైతన్నలు

(మొదటిపేజీ తరువాయి)

కల్పించాలని రోడ్డు ఎక్కి పోరాటాలు చేస్తున్నప్పటికీ ఫలితం దక్కడం లేదని మామిడి రైతులంటున్నారు. చిత్తూరు జిల్లాలో కేజీ తోతాపూరికి 12 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సమీక్షలోనూ టన్ను ధర 12000 రూపాయలు ఇవ్వాలన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా మామిడి గుజ్జు పరిశ్రమలు కిలో ఐదు రూపాయలకు మించి రైతుల వద్ద కొనడం లేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు కేజీ నాలుగు రూపాయలు అదనంగా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టింది. అయినప్పటికీ మామిడి గుజ్జు పరిశ్రమలు రైతులు వద్ద ఐదు రూపాయలకు మించి కొనుగోలు చేయకపోవడంతో రైతులు చేయునది లేక కాయలను వ్యాపారుల చేతుల్లో పెట్టి నిరాశతో వెనుతిరుగుతున్నారు. జిల్లాలోని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల మామిడి రైతుల ఆశలు ఆవిరైపోయాయని రైతులు వివరించారు. మామిడికి ప్రతి ఏడాది పురిటి నొప్పులు తప్పడం లేదని మామిడి రైతులు అంటున్నారు. తమకున్న వ్యవసాయ పొలంలో వ్యవసాయాన్ని నిలిపివేసి మామిడి చెట్లు పల సాయంతో కుటుంబాలను పోషించుకోవచ్చు న్న ఆశలు ఆవిరైపోయినట్లు రైతులు తెలిపారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం మండలంలో మామిడి పంట రైతులు మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో చెట్లు నుండి కాయలు దింపడానికి ఆసక్తిని చూపడం లేదు. కొంతమంది రైతులు చెట్లలోనే పల సాయాన్ని వదిలివేయాలని నిర్ణయించుకున్నట్లు పలువురు రైతులు తెలియజేశారు. ప్రతి ఏడాది మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో దిక్కుతోచడం లేదని, పంటపై పెట్టిన పెట్టుబడులు తడిసి మోపెడు కావడంతో రుణభారాన్ని ఎలా తగ్గించుకోవాలన్న తపనతో రైతులు ఉన్నట్లు పలువురు మామిడి రైతుల అంటున్నారు. గిట్టుబాటు ధర లేకపోవడం, చేసిన అప్పులు తీర్చలేక చివరకు ఆత్మహత్యలే శరణ్యమని పలువురు రైతులు భావిస్తున్నారు.

## ఆశాకార్యకర్తల పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలంలోని 4 ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మండల వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏ కొత్తకోట, పెద్ద కొండా మరి, 29ఏ చింతమాకులపల్లి ,దిగువపల్లి లలో పనిచేయుటకు ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానిక కోడలు అయి ఉండాలని పదవ తరగతి పాస్ అయ్యి ఇంటర్ ఆపై చదువుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. వితంతువులు ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. తెలుగు రాయగలిగే స్వచ్ఛంగా మాట్లాడగలిగి ఉండాలన్నారు. 25 నుంచి 45 సంవత్సరాల వయస్సు వారి ఉండాలని ఈ మేరకు ఎమ్మార్వో జారీ చేసిన స్థానిక నివాస పత్రం ఆధార కార్డు రేషన్ కార్డు బ్యాంకు పాస్ బుక్కు ఓటర్ కార్డు జత పరచాలన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలుంటే వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ వైవాహిక స్థితి సర్టిఫికెట్ నాలుగు కలర్ ఫోటోలు దరఖాస్తుకు జతపరచాలన్నారు. మరిన్ని వివరాలు దరఖాస్తు ఫారంలో ఉంటారన్నారు. సచివాలయ విలేజ్ క్లినిక్ ల వద్ద పొందవచ్చును అన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ ద్వారా అప్లికేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను ఈనెల 17 లోపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పని దినాలలో సమర్పించాలన్నారు.

## మిట్ట గంగమ్మను దర్శించుకున్న భక్తులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని మిట్టగంగమ్మ ఆలయంలో గంగ జాతర సందర్భంగా, శనివారం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి,పట్టు వస్త్రములు కట్టి,బంగారు ఆభరణాలు,సువాసనలు వెదజల్లే పుష్పాలతో అలంకరించి,ధూప, దీప, నైవేద్య ,కర్పూర హారతులు ఇచ్చి,భక్తులకు దర్శన ఏర్పాటు గావించిరి. శ్రీమిట్ట గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు శనివారం సాయంత్రం తోటి వేషం వేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయమునకు వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు సుబ్బు స్వామి, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఉగ్రాణం సుబ్రహ్మణ్యం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కాపు వీధి సునీల్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తహసీల్దార్ కార్యాలయంలో మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆఫీసు ఆవరణములో మొక్కలు నాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు టి. సుబ్రమణ్య యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వెంకట ముని పాల్గొన్నారు. వెంకట ముని మాట్లాడుతూ ఈరోజు ఎక్కడ చూసినా శబ్ద కాలుష్యం, వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం, ఇలా కాలుష్యంతో కూడినటువంటి వాతావరణంలో



ప్రజలు నివసిస్తున్నారు.కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, పర్యావరణాన్ని రక్షించు కుందామని చెప్పారు. అలాగే ఈ మొక్కలు నాటుకార్యక్రమం చంద్రగిరి మండలంలోని, అన్ని పోలింగ్ బూత్ స్థాయిలో మొక్కలు నాటు కార్యక్రమం చేపట్టాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సక్కూరు మునిగంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునిరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఇందు శేఖర్, బిజెపి సీనియర్ నాయకులు దొరస్వామి, బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, దొరస్వామినాయుడు, మోహన్ రాజు, మహిళా మోర్చా సీనియర్ నాయకులు లక్ష్మీదేవి, ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక బాలికోన్నత పాఠశాల నందు శనివారం ఉదయం యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కరమని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ప్రజలందరినీ చురుకైన జీవన శైలిని అవలంబించడానికి ఆరోగ్యం శ్రేయస్సుపై అవగాహన పెంపొందించడానికి ఏపీ ప్రభుత్వం యోగాంధ్ర 20 25 నెల రోజులు ప్రచారం ప్రారంభించింది. జిల్లా మండల గ్రామ వార్డ్ స్థాయిలలో యోగ డే ని నిర్వహించారు. ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలో గల 115 శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజ్, గిరి, కురవ సంఘం డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్, కౌన్సిలర్లు కిరణ్,బి



ఆర్ సి కుమార్, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దిన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, టి పి ఎస్ ఇందిరా, సి ఎం ఎం, ఎం ఈ పి ఎం ఏ బాబా, యోగా ట్రైనర్, ఆర్పి మహిళలు, సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం సి.డి. కండ్రిగ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి ఆకుల సుబ్రహ్మణ్యం 19వ వర్ధంతి సందర్భంగా కుమారులు, కుమార్తెలు, సిడి కండ్రిక సర్పంచి ఆకుల మంగమ్మ ,ఆకుల గోపి, ఆధ్వర్యంలో రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానము పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది. కుటుంబసభ్యులు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం సి.డి కండ్రిగ పంచాయతీకి, టికేయంపేట పంచాయతీకి 35 సంవత్సరాలుగా పేద ప్రజలకు పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమానికి ముని మండడి ఆకుల గిరి, ఆకుల చైతన్య, నాగరాజు, పాల్గొన్నారు.



## పశు వైద్యాధికారిగా డాక్టర్ మోహన కుమారి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు పశువైద్యాధికారిగా డాక్టర్ జి.మోహన కుమారి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఏర్పేడులో పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శిల్పారెడ్డి స్థానంలో జి.మోహన కుమారి బాధ్యతలు స్వీకరించారు. పాకాల మండలం కేవడ్డేపల్లి నుంచి ఆమె ఏర్పేడుకు బదిలీ అయ్యారు. మోహన కుమారి మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు రైతులు సంక్షేమం కోసం అందిస్తున్న పథకాలను రైతులకు సక్రమంగా అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఏర్పేడు మండలంలో పశుసంవర్ధక శాఖ సేవలు రైతులకు సక్రమంగా అందేవిధంగా కృషి చేస్తానని మోహనకుమారి పేర్కొన్నారు.



## విమాన ప్రమాద మృతులకు నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి శ్రీకాళహస్తి ఎన్డీఏ కూటమి నాయకులు శ్రీకాళహస్తి పట్టణం పెళ్ళి మండపం వద్ద నివాళులర్పించారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం వార్త యావత్ దేశాన్ని శోక సంద్రంలో ముంచింది ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు జనసేనపార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని తెలిపారు. మృతులు ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు. విమాన ప్రమాద కారణాలపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం. సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, తెలుగుదేశం నాయకులు మిన్నల్ రవి, జనసేన పార్టీ నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, చంద్ర, చిరంజీవి, మణి, మహేష్, రాఘవ, సురేష్, మహిళా నాయకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణం, ఇతర ప్రాంతాల ప్రజల ఆరోగ్యం కోసం వంధ్యత్వంతో బాధపడుతున్న జంటలకు ప్రయోజనం చేకూర్చేం దుకై కుప్పం బి.ఆర్.డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా.బి.ఆర్.సురేష్ బాబు ఆదేశాల మేరకు నోవా పెర్టిలిటీ సెంటర్,సర్జాపూర్ బెంగళూరు వారి సహకారంతో బి.ఆర్.డి ఆసుపత్రి సీనియర్ గర్భకోశ వైద్య నిపుణులు డాక్టర్ హరిత మండవ ఆధ్వర్యంలో ఈ నెల15న ఆదివారం ఉదయం11 గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు కుప్పంలోని బి.ఆర్.డి ఆసుపత్రి నందు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు బి.ఆర్.డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్.సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 30 సంవత్సరాల పై బడిన గర్భం దాల్చలేని వారు, ఐయుఐ, ఐవిఎఫ్ వైఫల్యాలు,రిపోర్టులు మాములుగా ఉన్న గర్భం దాల్చలేని వారు.పి సి ఓ ఎస్ సమస్యలు,ఎండో మెట్రియోసిస్, గర్భాశయంలో పైబ్రాయిడ్లు సమస్యలు ఉన్నవారికి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కావున కుప్పం నియోజకవర్గంలోని ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఆయన కోరారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చౌడేపల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు చౌడేపల్లి పరిధిలోని యానాది కాలనీకి చెందిన రవి అనే గంగిరెడ్డి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో కుటుంబంలో ఏర్పడ్డ కలహాల మూలంగా శుక్రవారం రాత్రి పురుగులు మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి తిరుపతి రుయాకు తరలించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి: డీఎంహెచ్ఓ

**పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వి.బాలక్రిష్ణ నాయక్**

**వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ,సిబ్బంది ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వి.బాలక్రిష్ణనాయక్. సూచించారు. ఓజిలి పిహెచ్‌సిని శనివారం తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వి.బాలక్రిష్ణ నాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఓజిలి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వి.బాలకృష్ణ నాయక్ శనివారం సందర్శించారు. పిహెచ్‌సి పనితీరును అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఆ తర్వాత ల్యాబ్‌ను, మందుల గదులను, గర్భిణి ప్రసవాల వార్డులను, బర్త్ వెయిటింగ్ హెూమ్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణిలు, బాలింతలు అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఇళ్ల వద్ద కాకుండా, పిహెచ్‌సిలు, ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా వైద్యసిబ్బంది, ఆశాలు, సిహెచ్‌డబ్ల్యులు చొరవ తీసుకోవాలన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి, డిపిఎంఓ పి.శ్రీనివాసు రావు, వెంకటరమణా,స్థానిక వైద్యాధికారి డేనియల్, స్థానిక వైద్య అధికారిణి హిమజా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

**మెగాజాబ్ మేళాకు విశేష స్పందన**
**30కి పైగా ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు**
**627 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక**
**బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సినాగరాజ్, వైస్ చైర్మన్ ఎన్.సునీల్.. సెక్రటరీ ఎన్.సాగర్ రాజ్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, కుప్పం డిగ్రీ కాలేజీ ఆధ్వర్యములో జూన్ 14 శనివారం నాడు నిర్వహించిన కెరీర్ జాబ్ ఫెయిర్ 2025, కనెక్ట్ 3.0 విజయవంతమైంది. ఈ మెగా జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన లభించింది.జాబ్ ఫెయిర్‌లో కుప్పం నియోజక వర్గ నిరుద్యోగులకే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన యువతీయువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బి.సి.ఎన్ విద్యా సంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జాబ్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలిని శ్రద్ధాసక్తుల తో విద్యాభ్యాసం పూర్తి చేసి భవిష్యత్‌పై ఆలోచనతో ముందుకు సాగాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ పడాలిని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బి.సి.ఎన్ విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటుందన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మున్ముందు తమ విద్యాసంస్థలు తరపున మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 30 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రముఖ కంపెనీలైన టెక్ మహేంద్ర, లార్సెన్ టూబ్రో, టాటా ఎలక్ట్రానిక్స్, టాటా కాపిటల్, హ్యుండై, హెచ్ డిఎఫ్‌సి బ్యాంకు, ఫ్లిప్కార్ట్, మైత్ర, కాంసెంట్రిక్, అశోక్ లైలాండ్, అపోలో, శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్, ఫోస్కాన్, టీవీఎస్ మొబిలిటీ, డైకిన్, పైసా బజార్, ఒమేగా హెల్త్‌కేర్ సంస్థలు ఉద్యోగులను రిక్రూట్ చేసుకున్నాయి. వార్షిక వేతనం రూ2.2లక్షలు మొదలుకుని రూ.8లక్షల జీతంతో సుమారు 627మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమములో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా ఎన్.సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్.సాగర్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకర బాబు, వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. భాస్కరన్, సిడీఓ డా జయకుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## మంత్రి అచ్చెన్నాయుడికి ఘనస్వాగతం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి అచ్చం నాయుడుకి స్వాగతం పలికిన చిత్తూరు జిల్లా పార్లమెంట్ రైతు అధ్యక్షుడు నగలపాటి నాగేశ్వరరాజు మాట్లాడుతూ మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.



## తల్లికి వందనం పథకాన్ని జీర్ణించుకోలేని వైకాపా దిగజారుడు ఆరోపణలు మానుకోవాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దేశంలోనే టీడీపీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలోనే సుపరిపాలనను పరిచయం చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకే దక్కుతుందని చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజాలు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు రూరల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి కాకనే ఎన్నికల మేనుఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కటైన తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా ఒక ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద రూ.15వేలు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ పథకాన్ని చూసి వైసీపీ నేతలు కడుపు మంటతో తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని మండి పడ్డారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో 13 వేలు ఇచ్చారంటే అప్పుడు రెండు వేలు జగన్ జేబుల్లోకి పోయాయా.. తాడేపల్లి ప్యాలెస్‌కు చేరాయా అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి, సంరక్షకుని ఖాతాలో డబ్బులు జమ చేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం ఐదు వేల కోట్లు ఖర్చు పెడితే.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నదన్నారు. సూపర్ సిక్స్‌లోని తల్లికి వందనం అమలు చేయడంతో ఇప్పుడు జీర్ణించుకోలేక కడుపు మంటతోనే దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు.



# అక్కడొక రీతి... ఇక్కడొక రీతా!
# పాఠశాలలు మూసివేతపై ప్రజల ఆందోళన

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నూతన విద్యా విధానం అంటూ గ్రామాల్లో పాఠశాలలను మూసి వేయడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాల పరిధిలో పక్క పక్కనే ఉన్న పాఠశాలల క్రమబద్దీకరణలో అధికారులు వ్యవహరించిన శైలిపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ జిల్లాల పరిధిలో ప్రధాన నియోజకవర్గాలైన గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు, వెంకటగిరి తదితర నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల్లో పాఠశాలల క్రమబద్ధీకరణ సరిగా లేదంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో నెల్లూరు జిల్లాలో కలసిన తిరుపతి జిల్లా పరిధిలో ఉండాల్సిన సర్వేపల్లి నియోజకవర్గంలో మాత్రం ప్రభుత్వ విధానానికి విరుద్ధంగా అన్ని ప్రాధమికోన్నత పాఠశాలలు యధా విధిగా ఉండడంపై పలు ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. తిరుపతి జిల్లా పరిధిలో ప్రజా ప్రతినిధుల దృష్టికి క్రమబద్ధీకరణపై వివరాలు తీసుకు పోక పోవడం వలనే ఇలా జరిగిందని పేర్కొంటున్నట్లు తెల్సింది. ఈపరిధిలోని నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు దళితులు కావడం అక్కడ అగ్ర వర్ణాల వారు కావడం వలనే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాల నుంచి ప్రజలు ఇపుడు జరిగిన తతంగంపై ఎంఎల్ఏల దృష్టికి తీసుకు




వస్తుండడంతో ఏమిచేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం యధావిధిగా పాఠశాలల క్రబద్దీకరణను అమలు చేసే విధంగానే చర్యలు తీసుకుంటుండంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అవసరం ఉన్న చోట కాకుండా లేనిచోట పెట్టడం విద్యార్థులు అందుబాటులోని ప్రాంతంలో పాఠశాలలు అప్‌గ్రేడ్ చేయడం వంటి అధికారుల లీలలతో గ్రామీణ ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం గతంలో ఉన్న సబ్ జెక్ట్ టీచర్ విధానం రద్దు పరిచి నూతన విధానం అంటూ మూడు కేటగిరీలుగా మార్పు చేశారు. ఈ విధానంలో ఫౌండేషన్ స్కూల్ (ఎఫ్ఎస్) రెండోవది బేసిక్ ప్రైమరీ స్కూల్ (బిపిఎస్), మూడవది మోడల్ ప్రైమరీస్కూల్ (ఎంపిఎస్)గా మార్పు చేశారు. మొదటి విధానంలో ఒకరటి రెండు తరగతులు, బిపిఎస్‌లో ఒకటి నుంచి ఐదు తరగతులు ఉన్నా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారు. మోడల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థలో ఐదు తరగతులతో స్కూల్‌అసిస్టెంట్‌ను ప్రధానోపాధ్యాయుడి అదనంగా కేటాయించారు. అయితే పాఠశాలల క్రమబద్ధీకరణే విమర్శలు పాలౌతున్నాయి. గూడూరు డివిజన్ పరిధిలోని ఊను గుంటపాళెం, ఏరూరు, గుమ్మళ్లదిబ్బ, ఉత్తమనెల్లూరు గ్రామాల్లో ఉన్న ప్రాధమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొంటున్నారు. ఇలా జిల్లా పరిధిలో పలు చోట్ల ప్రాధమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలుగా మార్పు చేయడం విమర్శలకు దారితీస్తోంది. అదే నల్లూరు జిల్లా పరిధిలోని సర్వేపల్లి నియోజకవర్గం ఇతర నియోజకవర్గాల్లోనూ ప్రాధామికోన్నత పాఠశాలు యధావిధిగా ఉన్నట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఇలా మార్పు చేసిన చోట విద్యార్థులు లేని అదనపు పోస్టులు ఉపాధ్యాయులు నియామకం చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఇదే సమయంలో కొన్నా పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చడంతో మూడు నాలుగు ఐదు తరతుల విద్యార్థులు పక్క గ్రామాలకు వెళ్లడం ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయి. చిల్లకూరు మండలంలోని మండల కేంద్ర చిల్లకూరులోని కృష్టాపురం గిరిజనకాలనీ పాఠశాలను పిఎస్ పాఠశాలగా మార్చడంతో వారు ఎటు వెళ్లాలన్నా సాగరమాల జాతీయ రహదారి లేద చెన్నై-కొలకత్తా జాతీయ రహదారిని దాటి నాలుగైదు కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అదే విధంగా చిల్లకూరు శంకర గిరిజనకాలనీలోని పాఠశాలను పిఎస్ పాఠశాలగా మార్చడంపై ఆందోళన నెలకొంది. చేడిమాల పాఠశాలను పిఎస్ పాఠశాలగా మార్చి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లాయగారి పాఠశాలను ఎంపిఎస్ పాఠశాలగా మార్చడంపై గ్రామస్తులు బగ్గు మంటున్నారు. ఉన్నతాధికారులు పాఠశాలల క్రమబద్దీకరణలో చోటు చేసుకున్న అవకతవకలను సరి చేసి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**చేడిమాలలో అందోళన...** చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో ఒకటి, కాలనీలో మరొక ప్రాధమిక పాఠశాల ఉండగా ఈ రెండు పాఠశాలల్లో కలిసి 36 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. క్రమబద్ధీకరణలో చేడిమాల పాఠశాలను మూసి వేసి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లాయగారిపాళెం గ్రామంలో పాఠశాలకు వెళ్ళేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇది తెలుసుకున్న చేడిమాల గ్రామస్థులు పాఠశాలవద్దకు వెళ్ళి తమ నిరసన వ్యక్తం చేశారు. బడికి తాళాలు తీయకుండా అడ్డుకున్నారు. రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లాయగారిపాళెం గ్రామానికి మా పిల్లలు వెళ్ళరని తెలిపారు. పంచాయితీ కేంద్రమైన చేడిమాలలో పాఠశాలను ఎలా ఎత్తేస్తారని ప్రశ్నించారు. నల్లాయగారిపాళెం పాఠశాలలో కేవలం 12మంది మాత్రమే విద్యార్థులున్నారని, మా గ్రామంలోనే పాఠశాల ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై చేడిమాల గ్రామానికి చెందిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీనివాసులునాయుడు తమ పాఠశాలను కొనసాగించాలని అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ స్వంత నిధులు వెచ్చిస్తానని పేర్కొన్నారు.



## ఎన్టీఆర్ హయాంలోనే చెన్నైకి తెలుగు గంగ నీరు

**తెలుగు గంగ జీరో పాయింట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, చీఫ్ ఇంజనీర్**
**అంతకుముందు పల్లికొండేశ్వరాలయంలో పూజలు**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాజధాని చెన్నైకి తెలుగు గంగ కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కే దక్కుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. శనివారం ఊత్తుకోట సమీపంలో ఉన్న తెలుగు గంగ జీరో పాయింట్ ను ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం.ఎల్.ఎన్ వరప్రసాద్ ఈఈ శ్రీ రత్నా రెడ్డి, తమిళనాడు ఇరిగేషన్ డీఈ మహేంద్రాన్‌లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమిళనాడు రాజధాని చెన్నై ప్రజల దాహార్తిని తీర్చేందుకు అన్న ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. ఇంతటి గొప్ప పనులు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. అనంతరం కాలువ ద్వారా ప్రవహించే నీరు, కాలువ పటిష్టతల గురించి చీఫ్ ఇంజనీర్ వర ప్రసాద్ అక్కడే ఉన్న తెలుగు గంగ ఈఈ రత్న రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే ఆదిమూలం, తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్ ఎం.ఎల్.ఎన్ వర ప్రసాద్ దంపతులు నాగలాపురం మండలం సురుటపల్లి చేరుకొని సర్వమంగళ దేవి సమేత పల్లికొండేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ లత ఎమ్మెల్యే, చీఫ్ ఇంజనీర్ దంపతులకు స్వామి వారి చిత్ర పటం అందించి ఆలయ మర్యాదలు చేయగా, ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు ఇళంగోవన్ రెడ్డి, పద్దు రాజు, శ్రీనివాస్ యాదవ్, యుగంధర్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నీట్ 2025 ఫలితాల్లో అశ్వమేధ విద్యార్థుల హవా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం ఎన్.టి.ఎ విడుదల చేసిన నీట్ 2025 పరీక్ష ఫలితాల్లో స్థానిక ఎంఆర్.పల్లి సర్కిల్ వద్దగల "అశ్వమేధ" కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఎప్పటిలాగే తమ హవా కొనసాగించారని కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, గోవర్ధన్‌లు తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన వారిలో అభినవ్ రామ్ 591వ ర్యాంకు, అభిషేక్ 560, శ్రేయ 556, హెచ్.వీణ 537,ఏజే.సిమ్రాన్ 536,హరీశ్వర్ 535, జి.మాధురి 522, ముఖేష్ రెడ్డి 518,స్వప్న 509, డి.రోషన్ 507వ ర్యాంకులు సాధించి టాపర్లుగా నిలిచారన్నారు. అలాగే 102 మంది విద్యార్థులకు గాను 500 మార్కులకు పైబడి పదిమంది విద్యార్థులు, 460 మార్కులకు పైగా 23 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించడానికి అర్హతను సంపాదించడం తమ సంస్థకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాళ్ళు సుమతి,రామయ్య, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.




## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

**పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ**



**రామచంద్రాపురం/తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్‌లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం రామాపురం డంపింగ్ యార్డ్‌ను మున్సిపల్‌శాఖ మంత్రి గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85లక్షల టన్నుల లెగసినీ, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10లక్షల కోట్ల రూపాయలు అప్పుల ను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, అలాగే 2014-19 సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్టోబర్ రెండవ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారనీ 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. తిరుపతి జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని వాళ్లు రోజుకు 900 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అయితే రోజుకు వారు 2700 టన్నులు క్లియర్ చేయాల్సి ఉందనీ, ఏవైతే మున్సిపాలిటీలలో రోజువారీగా క్లియర్ చేయవలసిన లెగసీకన్నా తక్కువ చేస్తున్నారో సమీక్షించినప్పుడు వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా కు రావడం జరిగింది తెలిపారు. పవర్ కనెక్షన్ లేదని కంపెనీ వారి తెలుపుతున్నారని, జనరేటర్ మీద చేపడుతున్నారని సమస్యను క్లియర్ చేయాలని తెలుపగా జెసిని ఫాలో అప్ చేయాలని ఆదేశించామని, నాలుగైదు రోజుల్లో పవర్ కనెక్షన్ ఇస్తామని ఎస్ఈ తెలిపారన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. రామాపురం డంపింగ్ యార్డ్ నందు వేస్ట్ టు ఎనర్జీ తయారీ చెత్త నుండి సంపద సృష్టి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# యోగాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

క్యాంపెన్‌లో భాగంగా జూన్ 21 తారీఖున ప్రధాన మంత్రి విశాఖపట్నం రానున్నారని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం భాగంగానే మూడు వారాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ ని ప్రతి విలేజ్ వార్డ్ లో ఉన్నటువంటి అందరిని కూడా మనము ప్రజల్ని రిజిస్ట్రేషన్ చేసి వాళ్ళని సుమారుగా జిల్లాలో 6200 వెన్యూలను గుర్తించి అక్కడ మనము ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈరోజు 14న పెద్ద ఎత్తున 21 తారీకు రిహార్ సెల్ కార్యక్రమం కింద ఇరవై తారీఖున మనం జిల్లాలో రెండు 6200 వెన్యూలను నియోజకవర్గం, జిల్లా పరిధిలో యోగా కార్యక్రమాల ను యోగా ప్రోటోకాల్ కూడా ఆచరించడం జరిగింది అని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లోనూ అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట పాఠశాల, కళాశాలలోలోని కాలేజ్ పిల్లలు అందరు కూడా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొనీ ఉన్నారని అని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో సుమారుగా తొమ్మిది లక్షలు సిటిజన్స్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అందరిని కూడా దశలు వారికి కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యోగా అనేది మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలని ఉద్దేశంతో 21 తారీకు తర్వాత కూడా ప్రతి ఒక్క పౌరుడు కూడా యోగాన్ని వాళ్లు దినచర్యలో భాగంగా ప్రతిరోజు చేయాలనేది ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యమైనటువంటి ప్రదేశాల్లో మనము యోగాన్ని నిర్వహిస్తున్నాం చంద్రగిరి కోట చేసాము అదేవిధంగా అతి త్వరలోనే శ్రీకాళహస్తి టెంపుల్, పులికాట్ సరస్సు, శ్రీహరి కోట దగ్గర కూడా చేయబోతున్నాం అదేవిధంగా ఈ వారంలోనే మనము సెలబ్రిటీస్ అందరితో కూడా తిరుపతి పట్టణంలో కూడా 5000 మందితో మనము యోగాన్ని ఆచరించడం జరుగుతుందని తెలిపారు. యోగాంధ్ర లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్ , తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏపీలో శాంతిభద్రతలు దిగజారాయి: ఎంపీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడింది మొదలు రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారాయని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మండిపడ్డారు. అనంత పురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై టిడిపి నేతలు అత్యాచారానికి పాల్పడ్డ ఘటన గూర్చి అరకు ఎంపీ గుమ్మా తనూజ రాణితో కలిసి ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్‌ని కోరినట్లు ఎంపీ తెలిపారు. రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుందని, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, సాక్షి జర్నలిస్ట్‌లపై పోలీసు వ్యవస్థని కేంద్రీకరించడం వలన నిఘా కొరవడి రాష్ట్రంలో అరాచకాశక్తులు పెట్రేగి పోయారని మహిళలపై, బాలికలపై అత్యాచారాలు పెరిగాయని విచారం వ్యక్తం చేశారు.



ఇటీవల సత్యసాయి, ఆనంతపురం జిల్లాలలో జరిగిన అత్యాచార ఘటనల గూర్చి ప్రస్థావిస్తూ కూటమి అరాచకాలను ఎండగట్టారు. ఈ ఘటనల గూర్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ మహిళా కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇంతక మునుపు ఫిర్యాదు అయిన హరికృష్ణపై దాడిపై జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించి రెండు వారాలలో నివేదిక పంపాలని ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఎన్నికేసులు పెట్టిన ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు.

# రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** రకతదానం చేసి ఆపదలో ఉన్న క్షతగాత్రుల రక్షణకు ముందుకు రావాలని ప్రాంతీయ వైద్యశాల సూనరెంటెండెంట్ షరీన పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం గూడూరు పట్టణంలో ఏరియా హాస్పిటల్ నుండి టవర్ క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ షరీన మాట్లాడుతూ పద్దెనిమిదేళ్ల వయస్సు నుండి 60 ఏళ్ల లోపు ఆరోగ్యంగా ఉన్నవారందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రోహిణి మాట్లాడుతూ రక్త దానంతో ఆరోగ్యంపాటు ఇతరుల ప్రాణాన్ని కాపాడగలిగిన వారవుతారన్నారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో రక్తదాన కార్యక్రమం నిర్వహించే వారికి గూడూరు ఏరియా ఆసుపత్రి బీసీటీ వాహనం అందుబాటులో ఉందన్నారు. సామూహికంగా రక్తదానం చేయదలచిన దాతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ప్రసూన, సీనియర్ డాక్టర్ రాజా, శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువార్తకాంతం, హెడ్ నర్స్ గౌరి, రత్నకుమారి, బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్సులు మీనా, బెట్టీ లెబోనా, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు మౌలాలీ, మనోజ్, బాబూ రావు, దిలీప్ హాస్పటల్ సిబ్బంది, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, మైధిలి హాస్పిటల్ నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.




# విజయవంతంగా యోగాంధ్ర కార్యక్రమం

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలంలోని 23 గ్రామపంచాయతీల పరిధిలో 180 ప్రదేశాలలో శనివారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఒత్తిడి ఆందోళన మరియు నిరాశను తగ్గించడానికి ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి మంచి వ్యక్తిగా మారడానికి అధిక రక్తపోటు, అధిక బరువుతో గుండె జబ్బులు రాకుండా చేయడానికి యోగా దోహదపడుతుందని, ఒత్తిడి నిర్వహణ మానసిక ఆరోగ్యం,బుద్ధి నాణ్యమైన నిద్రకు తోడ్పడుతుందన్నారు. ప్రజలందరూ యోగాను వారి దినచర్యలో ఒక భాగంగా చేసుకొని ప్రతి ఒక్కరు యోగాను అలవాటుగా మార్చుకోవాలని ప్రజలను కోరారు. రోజువారి జీవితంలో యోగా యొక్క ప్రధాన లక్ష్యాలు శారీరక ఆరోగ్యం మానసిక ఆరోగ్యం సామాజిక ఆరోగ్యం ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి వివరించారు. యోగాంధ్ర కార్యక్రమంలో సుమారు 25,000 మంది ప్రజలు భాగస్వాములు అయ్యారు అని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటులో అడగడుగునా గుత్తేదారు నిర్లక్ష్యం

**నీటి పైప్‌లైన్ డామేజ్.. తాగునీటి కొరతతో ఇబ్బందులు**

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**

గోవర్ధనపురం-పల్లి రోడ్డుకు వెళ్ళు తాగునీటి పైప్‌లైన్ దెబ్బతినడం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. నీటి సరఫరా నిలిచిపోవడంతో, పరిస్థితి నెలకొంది. గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు చేసే సమయంలో గుత్తేదారు నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు అనడానికి రెండో సారి విరిగిన ఈ వాటర్ పైప్ లైన్ డామేజ్ ఉదాహరణ. వర్షాకాలంలో సకాలంలో నీరు అందకపోవడం వల్ల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారుల సహకారంతో సమస్యను తొలగించి, నీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం బండ్లదెబ్బ దళితువాడలో సుమారు 10లక్షలతో సీసీ రోడ్డును గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ స్థానికులతో మాట్లాడుతూ బాలిరెడ్డిపాలెం గ్రామంలో ఇంకా ఏమి కావాలి ఎన్ని రోడ్లు కావాలి అని గ్రామ ప్రజలతో అడిగారు, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని స్థానిక నాయకులతో ఎమ్మెల్యే అన్నారు. గత వైకాపా పాలనలో తుఫాను సంభవించినప్పుడు ఎన్నో ఇల్లు మునిగిపోయి రోడ్లు తెగిపోయినప్పుడు అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గూడూరు భారీ వంతెన నిర్మిస్తానని, బ్లడ్ బ్యాంక్స్ వేయిస్తానని శంకుస్థాపన చేసిన నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు, మాటలకే పరిమితమై పోయిన వైకాపా ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు, టిడిపి ప్రభుత్వం అధికారంలో రాగానే రెండు కోట్ల రూపాయలతో అడ్డుకట్ట వేసామని, త్వరలోనే బాలిరెడ్డి పాలెం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబును దృష్టికి తీసుకు వెళ్తానని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,దువ్వూరు రమణారెడ్డి,పంచాయతీ రాజ్ కిరణ్ కుమార్, తాసిల్దార్ రామయ్య ఎంపీడీవో శ్రీనివాసులు, వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఇంజనీరింగ్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తల్లులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం ప్రారంభించితల్లుల బ్యాంకు ఖాతాలోఎంతమంది పిల్లలు ఉంటే ఎంత మంది పిల్లలకు డబ్బులు జమ చేయించడం వలన తల్లుల సంతోషం చెంది శనివారం చంద్రబాబునాయుడు చిత్ర పటానికి పాలబిషేకం చేసి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్, నూరుల్లా, అనిల్, రాయల్, జగదీష్, సయ్యద్, నూర్బా, పర్వేజ్, అఫ్రాజ్, ముభారక్ అల్తాఫ్ గంగాధర సిద్దన్న శ్రీనివాసులు పాల్గొన్నారు.



## వ్యవసాయాధికారిగా జీఆర్ మమతరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వ్యవసాయాధికారిగా జీఆర్ మమతారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా కనిగిరి నుంచి శ్రీకాళహస్తికి బదిలీపై వచ్చారు. ఆమెకు కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులకు అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయంల్లో సూచనలు, సలహాలు అందిస్తామన్నారు. విత్తనాలు, ఎరువులు రైతులకు సహకరిస్తామన్నారు.



## మంత్రికి స్వాగతం పలికిన డాలర్స్ దివాకర్ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు స్వాగతం పలికిన తిరుపతి తుడా ఛైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి. శనివారం జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న వీరికి విమానాశ్రయంలో పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ చిత్తూరు ఎంపీ, పలువురు ఎమ్మెల్యేలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరుశురామేశ్వర స్వామి సేవలో దేవాదాయ కమిషనర్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిమల్లం పరశురామేశ్వర స్వామి సేవలో దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ వారి కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా దేవాదాయ శాఖ అధికారి రామకృష్ణారెడ్డి, తిరుపతి తనిఖీ అధికారి ఆలయ ప్రధాన అర్చకులు వంశీ కృష్ణ శర్మ, ఆలయ అర్చకులు యోగేంద్ర పవన్ కుమార్ శర్మ సిబ్బంది పాల్గొన్నారు.



## నీట్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం వెలువడిన నీట్ యూజీ ఫలితాల్లో నారాయణ సంస్థల విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని తిరుపతి నారాయణ విద్యా సంస్థల డిజిఎం కొండలరావు తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ ర్యాంకులు సాధించిన వారిలో విశ్వక్ అగర్వాల్ 114వ ర్యాంకు, చప్పిడి జ్ఞానీషా రెడ్డి 582, లోకేశ్వరి 1253,మౌనిక 1393, రామ్‌చరణ్ రెడ్డి 1508, కీర్తి 3831, బాలాజీ 4279,ధృతి ప్రియ 4597 వంటి టాప్ ర్యాంకులు సాధించారన్నారు. దాదాపు విజయం సాధించిన విద్యార్థులను కోర్‌డీన్ శ్రీనివాసరావు, డీన్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్లు మణికంఠ సుధాకర్ నాయుడు,ఏజీఎం చెన్నకేశవ రావు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



## రైలు కింద పడి కార్మికుడి మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రైల్వే స్టేషన్‌లో రైలు దిగుతూ వెండర్ (కార్మికుడు) చందు(37)మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. శనివారం మద్యాహ్నం తిరుపతి నుంచి విజయవాడ వైపు వెళ్లే కదిలే రైలు నుంచి దిగే సమయంలో అదుపు తప్పి ప్లాట్ ఫాం రైలుకు మధ్య ఇరుక్కుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు గూడూరు పట్టణానికి చెందిన రాణీపేట వాస్తవ్యుడుగా తెలిపారు. చందు మృతితో ఆ కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. గూడూరు ప్రాంతీయ వైద్యశాలలో శవ పంచనామ అనంతరం కుటంబ సభ్యులకు మృత దేహాన్ని అప్పగించారు.

# యోగా ప్రతి ఒక్కరి దిన చర్యలో భాగం కావాలి.. ఎమ్మెల్యే





**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం కమీషనర్ కె. చిన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఆవరణంలో శనివారం 11వ అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డా.ఎన్.విజయశ్రీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, యోగాలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ యోగాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు సాదారన్నారు. యోగా అనేది ప్రతి ఒకరికి దిన చర్యలో భాగం కాలని అంతే కాకుండ యోగా చేసి ఆరోగ్యంగా జీవించాలన్నారు. యోగా వలన అనేక వ్యాయామాలు చేసినపుడు మన శరీరంలో మార్పు కనబడుతుందన్నారు. మనము గడిచిన నెల 21 తేదీ నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 21తేదీ యోగ దినోత్సవం విశాఖ పట్టణంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడి పాల్గొనడం జరుగుతుందని న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు తిరు మూరు సుదాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, ఎ.జి. కిష్టోర్, పురపాలక సంఘంలో ఉన్న మహిళలు పాల్గొన్నారు.

# అపోలో ఆసుపత్రిలో చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు

### 100 శాతం విజయవంతంగా శస్త్ర చికిత్సలు
### పిఐసియు హెచ్‌ఓడి డాక్టర్ రాజేశ్వరి నాయక్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అపోలో ఆసుపత్రి అనేది చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ముందున్నదని, చిన్నపిల్లల శస్త్ర చికిత్సలో 100శాతం విజయం సాధించడమే అందుకు నిదర్శనమని చెన్నై అపోలో హాస్పిటల్ పీడియాట్రిక్ ఇంటెన్సీ కేర్ యూనిట్(పిఐసియు) విభాగాధిపతి డాక్టర్ రాజేశ్వరి నాయక్ తెలిపారు. తిరుపతిలోని ఇద్దరుచిన్నారులకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించిన సందర్భంగా స్థానిక లక్ష్మీపురం సర్కిల్‌లోని అపోలో హాస్పిటల్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రాజేశ్వరినాయక్ మాట్లాడుతూ చెన్నైలోని అపోలో చిన్న పిల్లల హాస్పిటల్ అత్యవసర చికిత్స విభాగం (పిఐసియూ)అత్యాధునిక చికిత్స సదుపాయాలు కలిగి ఉందన్నారు. తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న పిల్లలకు కూడ అత్యున్నత స్థాయి సేవలు అందిస్తున్నదని పేర్కొన్నారు. సంక్లిష్ట సమస్యలతో బాధపడుతున్న అనేకమంది పిల్లలు భారతదేశ నలుమూలల నుంచే కాక అంతర్జాతీయంగా కూడా వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. చెన్నై అపోలో హాస్పిటల్ అత్యంత అనుభవం కలిగిన పిఐసియు వైద్య బృందం, ప్రొఫెషనల్ నర్సులతో 24/7 కలిగి ఉండడమే కాక, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాలతో ఐసీయూ కూడా అందుబాటులో ఉందన్నారు. తమ ఆసుపత్రిలో డెంగ్యూ, మెదడు జ్వరం, నిమోనియా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్ కూడా నయం చేయడమే కాక రోడ్డు ప్రమాదాలు వంటి పాలీ ట్రామా కేసులను,అవయవాల క్రియల్లో లోపాలు, మల్టీ ఆర్గాన్ ఇన్వాల్వెమెంట్ వంటి ఎంతో క్లిష్టమైన చికిత్సను కూడా నూతన టెక్నాలజీ కలిగిన ఆపరేషన్ థియేటర్ల ద్వారా 100 శాతం సక్సెస్ రేట్ కలిగి ఉన్నామన్నారు. అందులో భాగంగానే తిరుపతికి చెందిన 13 ఏళ్ల వషిష్ట్ సాయి, మూడేళ్ల నిత్యశ్రీకి ఎంతో క్లిష్టమైన ఆపరేషన్లు సైతం విజయవంతంగా నిర్వహించగలిగామన్నారు. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ తిరుపతి సాంస్క్రిట్ యూనివర్సిటీ సమీపంలో నివాసముంటున్న వషిష్ట్ సాయి రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన తల గాయానికి గురికావడంతో చెన్నై అపోలో ఆసుపత్రిని సంప్రదించారన్నారు. చిన్నారి కుటుంబ సభ్యులు పేద కుటుంబం నుంచి రావడం వలన తమ ఆసుపత్రి వారే దాదాపు 15 నుంచి 20 లక్షల వరకు ఫండ్ కలెక్ట్ చేసి ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. అపోలో హాస్పిటల్ చిన్నపిల్లల ప్రాణాలు కాపాడేందుకు ఎప్పుడు అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నై అపోలో చిన్నపిల్లల హాస్పిటల్ యూనిటీ హెడ్ రంజని,వైద్య బృందం డాక్టర్ సుచిత్రరంజిత్,డాక్టర్ చిదంబరం, డాక్టర్ ప్రియవర్ధిని,డాక్టర్ వసంత్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద మహిళలకు సరుకులు పంపిణీ

### జనసేన పార్టీ నేత పేట చంద్రశేఖర్

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం నాయకులు చిలకా వారి కండ్రిగకు సంబంధించిన వెంకటమ్మ అనే నిస్సహాయ కుటుంబ మహిళకు ఒక నెలకు సరిపడా సరుకులు బియ్యం ఇచ్చి ఆదుకోవడం జరిగింది. ఆమె కుటుంబ పరిస్థితిని జనసేన నాయకులు లక్ష్మణ్‌కి వివరించగా వెంటనే స్పందించినందుకు ఈ సందర్భంగా ఆమె చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మనీ, పేట చిరంజీవి, లోకేష్, ముని చంద్ర, చందు. వీర మహిళలు శారద, గాయత్రి పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ డొనేషన్ క్యాంప్




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ బ్లడ్ డొనేషన్ దినోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమానికి బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ముఖ్య అతిథిగా విచ్చేసి బ్లడ్ క్యాంప్‌ను ప్రారంభించారు. డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ మధు తమ సిబ్బందితో చంద్రప్పని స్వాగతం పలికారు. ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేష్ క్యాంపులో 26 మంది యువత రక్తదానం చేశారు. స్ట్రెంత్ జిమ్ క్లబ్ నిర్వాహకులు జయదీప్ సందీప్‌లు ఆధ్వర్యంలో తరుణ్, జస్వంత్, చరణ్, స్నాప్ సాయి మిత్రబృందంతో రక్తదానం చేశారు. డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉంటూ సమాజ సేవలో ముందుండాలని ఈ రక్తదాన శిబిరం పాల్గొన్న యువత అందరిని అభినందిస్తూ వారిని శాలువాలతో సత్కరించి సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఏరియాహాస్పిటల్ వైద్య బృందాన్ని అభినందిస్తూ ఇలాంటి రక్తదాన శిబిరాలు మరెన్నో ఏర్పాటుచేసి పేదలు ప్రాణాలను కాపాడడానికి కృషి చేయాలని, రోగులు పట్ల ప్రేమ, దయా గుణంతో వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ మధు తమ వైద్య సిబ్బందితో కలిసి చంద్రప్పని దృశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సిబ్బంది సుజాత, జయ బాలాజీ, లక్ష్మణ్, సుభాష్ పాల్గొన్నారు.

## యోగా జీవితంలో భాగం కావాలి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పంచాయతీ కార్యదర్శి రాజ పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలతో యోగా నిర్వహించారు. యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగాతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం, ఒత్తిడి తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉడతావారిపాళెం కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, ఉపాధ్యాయులు, మహిళా కార్యదర్శి శశి తదితరులు పాల్గొన్నారు.



## తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి అభినందనలు వెల్లువ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తుడా ఛైర్మన్, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డిని తిరుపతి గణేష్‌పురంకి చెందిన రామకృష్ణ అనిత కమ్మకండ్రిగకు చెందిన జగదీష్ ఉమా పతిలు మర్యాదపూర్వకంగా కలిశారు. దుస్సాలువలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో డాలర్ దివాకర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## నాగరాజు గౌడ్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని దండపల్లి కురప్పల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటీసి పార్వతమ్మ భర్త నాగరాజు గౌడ్ మృతికి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. స్థానిక టీడీపీ నేతలతో కలసి నాగరాజు గౌడ్ భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబీలను పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ గౌడ్, కిషోర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి,ఆలకుప్పం రాజన్న, ప్రసాద్ నాయుడు, బత్తి గౌడ్, హరిబాబు, నదీమ్, తదితరులున్నారు.



## ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శిగా మురళీకృష్ణ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మురళీకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కిలా బాలకృష్ణా శనివారం ఆదేశాలు జారీ చేశారు. మురళీకృష్ణమీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. దేశాత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు న్యాయమూర్తి బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర పరిశీలకులు రాగ సందేశ్, ఇతర బిజెపి నాయకులు అభినందనలు తెలియజేశారు.



## చెక్ డ్యామ్‌ల నిర్మాణాన్ని చేపట్టాలి : ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కౌండిన్య నది పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్‌ల నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పలమనేరులోని తన కార్యాలయంలో శనివారం ఇరిగేషన్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కౌండిన్య పరివాహక ప్రాంతంలో 4 చెక్ డ్యామ్ లకు మరమ్మతులు, 7 కొత్త చెక్‌డ్యామ్‌ల అవసరం ఉందని గతంలో గుర్తించి మొత్తం 11 చెక్ డ్యామ్ కొరకు ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని ఆ పనులు ఏ మేరకు జరుగుతున్నాయని డీఈ చొక్లా నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కైగల్ ప్రాజెక్టు, గంగన్న శిరస్సు ప్రాజెక్టు ఏ స్టేజ్‌లో ఉంది ఏవైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేస్తే ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం కొరకు చొరవ చూపుతామన్నారు. ఇక అదేవిధంగా ఈ మధ్య పలమనేరులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా అందిన బైరెడ్డిపల్లిలో 31 చెక్ డ్యామ్ పనులకు గాను పంపిన ఎస్టిమేషన్‌పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు గంగవరం మండలం అటుకురాళ్ల పల్లి లో చెరువు కట్ట మరమ్మతులు చేయాలని అధికారులు తెలియజేయగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు ఇప్పిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఇప్పటిదాకా నిర్దేశించుకున్న పనులన్నీ త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.ఈ లక్ష్మి నారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి, రమేష్ తదితరులున్నారు.



## తహసిల్దార్‌గా పార్వతి బాధ్యతలు స్వీకరణ

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలయంలో కొలువున్న మృత్యుంజయస్వరుని దర్శించుకుని అనంతరం మండల తాసిల్దారుగా పార్వతి గారు బాధ్యతలు స్వీకరించారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ హనుమంతు నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వీకోటలో పనిచేస్తున్న పార్వతి చౌడేపల్లికు నియమితులయ్యారు. మండలంలో గల రెవెన్యూ సంస్థలను పరిష్కరించడంలో కృషి చేస్తానని ఆమె అన్నారు.



## నీట్ ఫలితాలలో శ్రీ చైతన్య సంచలనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం ఎన్.టి.ఏ ప్రకటించిన "నీట్–2025" ఫలితాలలో శ్రీచైతన్య శాఖ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకుని సంచలనం సృష్టించారు. దేశవ్యాప్తంగా సుమారుగా 26 లక్షల మంది పోటీ పడినటువంటి నీట్ పరీక్షలో శ్రీచైతన్య తిరుపతి శాఖకు చెందిన విద్యార్థులు ఓ.అరుణ్ లక్ష్మణ్ జాతీయస్థాయిలో 337వ ర్యాంకు, వి.యశ్వంత్ 1042, వి.దేవేంద్రన్ 1365, ఎన్.హరిత 2121, విఎల్.హర్షిత 2277, కె.టీనా రాణి 2368, జి.గుణ భూషణ్ 2460, వై.దీక్షిత 2695, వై.మహంతి 3723, వై.శివ కృతిక్ 4126, కె హర్షిత 4259, కె.కల్పన 4824 వంటి టాప్ ర్యాంకులతో అగ్రగామిలో నిలిచారు.అదేవిధంగా జాతీయస్థాయిలో 10 వేల లోపు ర్యాంకులు 28 మంది, 20 వేల లోపు ర్యాంకులు 46 మంది, అలాగే వివిధ కేటగిరీల నుండి సుమారుగా 120 మంది వరకు ఎంబీబీఎస్ సీట్లు సాధించగలిగే ర్యాంకులు సాధించి రాయలసీమలోనే మరి ఏ ఇతర విద్యాసంస్థకు సాధ్యం కానటువంటి ఫలితాలతో మరొకసారి శ్రీ చైతన్య అగ్రగామిగా నిలిచింది. ఈ ఫలితాల సాధనలో నిరంతర పట్టుదలతో పని చేసినటువంటి అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందిని మరియు ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు సుష్మ శ్రీ ,నాగేంద్రలు ప్రత్యేకంగా అభినందించారు. శనివారం ప్రకటించినవి జాతీయస్థాయి ర్యాంకులు.ఇందులో లక్ష వరకు ర్యాంకు సాధించిన విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు తెచ్చుకునే అవకాశం ఉందని తిరుపతి శాఖల ఏజీఎం బివి.ప్రసాద్ తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం మరలా రాష్ట్రస్థాయి నీట్ ర్యాంకులను ప్రకటిస్తుంది. ఈ కార్యక్రమంలో బైపీసీ విభాగపు డీన్ భాస్కర్, డీన్లు కేఎల్.జీ ప్రసాద్, రామ్మోహన్ రావుల, ప్రిన్సిపాల్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ర్యాంకర్లను అభినందించారు.



## నీట్‌లో డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం ఎన్.టి.ఏ ప్రకటించిన జాతీయ స్థాయి నీట్ – 2025 ఫలితాలలో డాక్టర్స్ మెడికల్ అకాడమి విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటారని ఆ కళాశాల ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. తిరుపతి డాక్టర్స్ మెడికల్ అకాడమిలో ఏర్పాటు చేస్తున్న మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 విద్యాసంవత్సరంలో తమ అకాడమీ నుంచి 60 మంది పైగా ఎంబిబిఎస్ సీట్లు సాధించబోయే విద్యార్థులను అభినందించినట్లు తెలిపారు. బై.పి.సి.చదివిన మా విద్యార్థులు నీట్ పి. తన్మయీ 80వ ర్యాంకు, గణేష్ బాబు 232,బి.వెంకటవరప్రసాద్ దోహిత్ 371, సి.ఈషర్‌రాణి 1147,కె. హర్షవర్ధన్ రెడ్డి 1874, యం.గణేష్ నాయిక్ 3231, వై.సాయిశ్రీరావు 4774వ ర్యాంకు సాధించారన్నారు. 10000 ర్యాంకులోగా 15మంది, 15000 ర్యాంకులోగా 27మంది, 20000 ర్యాంకులోగా 38 మంది, సుమారుగా 60మంది పైగా విద్యార్థులు వివిధ క్యాటగిరిలలో మెడికల్ సీట్లు సాధిస్తారని ఛైర్మెన్ తెలిపారు. ఈ విజయం సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కళాశాల ఛైర్మెన్ బి.వి.కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ కె.రహీమ్,వైస్ ఛైర్మెన్ పార్థీవ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పేదల ఇంట పండుగ వాతావరణం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పేదలఇంట పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం నగదును జమ చేసింది. ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటూ ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయడంతో విద్యా ర్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు పిల్లలుంటే 26 వేలు, ముగ్గురు పిల్లలకు 39వేలు, నలుగురు ఉన్నట్లయితే 52 వేలు, ఒక్కరుంటే రూ.13వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ కాబడింది. పాఠశాలలు ప్రారంభమైన రోజే తల్లుల ఖాతాల్లో నగదు జమ కావడంతో చాలా చోట్ల సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు నిర్వహించి పూలు చల్లి తమ హర్షం వ్యక్తం చేశారు. పలమనేరు పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు నిర్వహించారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పింది చేశారంటూ కూటమినేతలకు పలువురు విద్యార్థుల తల్లులు జేజేలు పలికారు.



## ఘనంగా బిర్లా 58వ జన్మదిన వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా 58వ జన్మదిన వేడుకలు స్థానిక గాంధీ రోడ్‌లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పి సి రాయల్ అధ్యక్షతన అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మొదట కేక్‌కట్ చేసి అనంతరం 1000 మంది స్థానిక పేద ప్రజలకు అన్నదాన వితరణ చేయడం జరిగింది. కస్తూర్బా ఛైర్మన్ మాట్లాడుతూ పద్మభూషణ్ డాక్టర్ కుమార్ మంగళం బిర్లా 28 సంవత్సరాల వయస్సులోనే ఆదిత్య బిర్లా గ్రూపు బాధ్యతలను స్వీకరించి నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య గ్రూపును విస్తరింపజేసి అనేక రంగాలలో దాదాపు ప్రత్యక్షంగా రెండు లక్షల మంది ఉద్యోగులు వారి సంస్థలో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి స్థానిక బిజెపి నాయకులు, ట్రస్ట్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



## నీట్ ఫలితాలలో తిరుపతి ఆకాష్ విజయభేరి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం విడుదలైన జాతీయ స్థాయి పరీక్ష నీట్ 2025 ఫలితాలలో తిరుపతికి చెందిన పలువురు ఆకాష్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి విజయభేరి మోగించారు. ఈ మేరకు సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ కుమార్, ఏరియా సేల్స్ హెడ్ మోడేమ్ నరసింహులు, ఏరియా ఆపరేషన్ హెడ్ అర్జున్ వడ్డే మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయిలో 2, 3, 5, 9, 10 ర్యాంకులను వరుసగా కైవసం చేసుకోగలిగి నట్టు పేర్కొన్నారు. ప్రతి ఏటా నీట్‌లో ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఆకాష్ విద్యాసంస్థల ముందంజలో ఉంటాయని పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు తమ ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ తిరుపతి నుంచి సుమారు 300 మంది శిక్షణ పొందగా 50 మంది వరకు ఉత్తమ ర్యాంకులు సాధించి మెడికల్ సీట్స్ పొందేందుకు అర్హత సాధించినట్టు పేర్కొన్నారు. 1000 లోపు ర్యాంకులు 9 మంది తమ విద్యార్థులు సాధించారని తెలిపారు. ఆకాష్ విద్యాసంస్థల ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన వైష్ణవి, లోహిత్ వర్మ, వెంకటాదిత్య, టి.లహరి, పార్థకీర్తి, మణికంఠ, రోహిణి, మానస, శ్రీజనాయుడులను ఘనంగా అభినందిస్తూ వారికి మెమెంటోల్లను బహుకరించారు. ఆకాష్ విద్యాసంస్థల చీఫ్ అకాడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాతూ తెలుగు రాష్ట్రాల నుంచి అల్ ఇండియా రాంక్ 297 కే నిఖిల్ సాయి ,479 ఎం కునాల్, 557 రుత్విక్ జోషి, 620 తేజేశ్వర్ కృష్ణ మూర్తి సాధించారని పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో సంస్థ ఫ్యాకల్టీ సభ్యులు, అడ్మిన్ చిరంజీవిలు పాల్గొన్నారు.



# మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందని తెలిపారు. రైతుల స్వేచ్ఛగా వారు పండించిన మామిడి పంటను, మండిళ్లలో గాని, మార్కెట్లో గాని అమ్ముకోవచ్చునని తెలిపారు, సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు చివరి కాయ వరకు విక్రయించుకోవచ్చునని. 2019వ సంవత్సరంలో జిల్లాలో మామిడి ధర తెలుగుదేశం ప్రభుత్వమే 7.50 పైసలకు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులు నాణ్యమైన మామిడికాయలను కంపెనీలకు సరఫరా చేయాలని ఆదేశించారు. మామిడి రైతులకు 168 కోట్ల రూపాయల సబ్సిడీ రూపంలో అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేయుచున్నాడని తెలిపారు. రైతులు మార్కెట్ రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద మామిడికాయలను రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని తెలిపారు. ప్రస్తుతం 22 మెట్రిక్ టన్నులు మామిడికాయలను కొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# రథోత్సవంపై ప్రసన్న వేంకటేశ్వరుడి అభయం

(మొదటిపేజీ తరువాయి)

జరుగనుంది. తదుపరి 9.15 - 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4-5 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 7-7.30 గం.ల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



# రూ 1.37 కోట్లతో బహుళ ప్రయోజక భవనంనకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం తూపిలి పాలెం గ్రామంలోని తీరం వద్ద శనివారం 1కోటి 37 లక్షల రూపాయలతో బహుళ ప్రయోజక భవనమునకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ఇచ్చిన వాగ్దానం మేరకు 66 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, ఒక కోటి 37లక్షల 20 వేల రూపాయలతో రూపాయలతో మల్టీపర్పస్ భవనమును మంజూరు చేశానన్నారు, చెప్పిన విధంగా చెప్పినట్టు చేశానని, ఇంకా ఈ గ్రామంలో అభివృద్ధి కోసం ఎంతైనా చేస్తానని మత్స్యకారులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ భరోసా ఇచ్చారు, మహిళల అభ్యున్నతి ఎదుగుదల అభివృద్ధి కోసం ప్రత్యేక స్కీం ద్వారా లోన్లు ఏర్పాటు చేస్తానన్నారు, మత్స్యకారులు సముద్రపు నిషేధంలో వున్నా వారందరికీ 20,000 రూపాయలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కుతాయన్నారు, వైసీపీ పాలలో అభివృద్ధి, సంక్షేమం చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే వైసిపి నాయకులను విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే తూపిలి పాలెం గ్రామంలో ఎన్ఐఓటి, మల్టీపర్పస్ భవనం, త్వరలో రానున్న నౌక నిర్మాణ తయారీ కేంద్రం, ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రాంతంలో వస్తాయని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఈ ప్రాంత వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి రాజేష్, తాసిల్దార్ రామయ్య, ఎంపీడీఓ శ్రీనివాసులు, సీఐ హుస్సేన్ భాష, ఎస్సై నాగబాబు, టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, బిజెపి గూడూరు నియోజవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, మహేంద్ర, హరీష్ నాయుడు, ప్రమీల, కృష్ణమూర్తి, బిజెపి మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, దువ్వూరు జనార్ధన్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, దయాకర్, ఎంబేటీ పోలయ్య, మత్స్యకార కాపులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర కల్పించండి

**టిడిపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తోతాపురి మామిడికి భవిష్యత్తులో నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, రైతులను ఆదుకోవాలని టిడిపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ రైతు సంఘం నాయకులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజవరపు అచ్చం నాయుడు చిత్తూరు జిల్లాలోని మామిడి గుజ్జు పరిశ్రమలను పరిశీలన చేయడంతో పాటు మావిడి రైతులతో చర్చించడంలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ఆయనకు తోతాపురి మామిడకి భవిష్యత్తులో గిట్టుబాటు ధర కలిగే విధంగా చర్యలు చేపట్టాలని టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్ ఆదేశాల మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, ఇతర రైతులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116